# “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను”

## యోహాను 3:16, పరిశీలన

> అరణ్యములో మోషే సర్పమును ఏలాగు ఎత్తెనో, ఆలాగే విశ్వసించు ప్రతివాడును నశింపక అయన ద్వారా నిత్యజీవము పొందునట్లు మనుష్యకుమారుడు ఎత్తబడవలెను.
> దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకేగాని లోకమునకు తీర్పుతీర్చుటకు దేవుడాయనను లోకములోనికి పంపలేదు[1] (యోహాను 3:14–17).

ఈ వాక్య భాగం బైబిలులో బాగా తెలిసిన – “సువర్ణ” వచనం, యోహాను 3:16 ఉంది: “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.” బైబిల్లో యిది అతి గొప్ప వచనం అనడానికి రెండు కారణాలున్నాయి: (1) ఇది దేవుని సంకల్పంలోని ఉద్దేశానంతటిని తెలుపుతుంది.[2] మార్టిన్ లూథర్ అనే పదహారవ శతాబ్దపు సంస్కర్త నాయక దీనిని “చిన్నరూపంలో ఉన్న బైబిలు” అని అన్నాడు. (2) ఇది ఎన్నో అద్భుతాంశాలతో కూడి ఉంది. గంభీరమైన మాటలను కలిగి ఉంది. మానవునికి తెలిసిన అపురూపమైన కథలతో కూడి ఉంది.[3]

### “దేవుడు”:

### అత్యున్నతుడు

లోకము, మనిషి, సమస్త సద్విషయాలు, కడకు మన లేఖన భాగమైన – “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను ...” అనేది సయితం దేవునివలన ఆరంభించబడింది.

ఇక్కడ మహోన్నతమైన (వ్యక్తి) జీవి ఉన్నాడు. దేవుని కంటెను గొప్పదానిని మన మనస్సులు తలంచలేవు. దేవుడు, ఆయన పట్ల తన వ్యక్తిగతమైన బాధ్యతలనేవి తన మనస్సులోనికి ప్రవేశించని అతి ముఖ్యమైన తలంపులని ప్రసిద్ధుడైన ఒక పూర్వ అమెరికా అధ్యక్షుడు అన్నాడు.[4]

దేవుని గూర్చి మాట్లాడుతూ, “మనము అడుగువాటన్నిటికంటెను ఊహించు వాటన్నిటికంటెను అత్యధికముగా చేయశక్తిగలవాడు” అని పౌలు వ్రాశాడు (ఎఫెసీ. 3:20). నీ కల్పనను ఎంత దూరమైనా పరిగెత్తనివ్వు; దేవుడు చేయలేని దేదియు నీవు ఊహించలేవు.[5] దేవుడు ఎంత గొప్పవాడంటే, ఆయనను పూర్ణంగా అర్థం చేసికొనడానికి,

మనం ఆయనకు సమానులమైయుండాలి: మనకు మనమే దేవుళ్లమైయుండాలి!

## "ఎంతో ప్రేమించెను":

## అతి గొప్ప లక్షణము

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను" అని ఆ అత్యున్నతుని గూర్చి చెప్పబడింది. లోకంలో ప్రేమ అనేది మహాగొప్ప లక్షణమైయుంది. "కాగా విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ యీ మూడును నిలుచును; వీటిలో శ్రేష్ఠమైనది ప్రేమయే" (1 కొరింథీ. 13:13).[6] ఈ మహాగొప్ప లక్షణం దేవునికి ఎంతగానో[7] ఉన్నట్టు మన పాఠ్య భాగం అంటుంది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను."

ఎఫెసీ. 3:17-19లో దేవుని ప్రేమకు కొలతలున్నాయని ప్రకటిస్తుంది: "ప్రేమయందు మీరు వేరుపారి స్థిరపడి ... దాని వెడల్పు పొడగు లోతు ఎత్తు ఎంతో గ్రహించుటకును, జ్ఞానమునకు మించిన క్రీస్తు ప్రేమను ..." దేవుని ప్రేమ యొక్క నిడివి ఎంత? అదెంతో మన లేఖన భాగం తెలుపుతుంది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను ... తన అద్వితీయ కుమారునిగా పుట్టిన ... ఆయనను అనుగ్రహించెను." దేవుని ప్రేమ అంత దూరంగా వెళ్లింది![8]

## "లోకము":

## అతి గొప్ప సాహచర్యం (కంపెనీ)

"దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను ... ఆయనను అనుగ్రహించెను": లోకమునకు – మన మనస్సులు తలంచగలిగినంత సాహచర్యం (లేక సహవాసం) – దానిలో నివసించిన వారందరు, యిప్పుడు నివసిస్తున్నవారు, ఈ భూమి నాశనం చేయకముందు నివసించబోయే వారందరు. ఏదియెలాగున్నా, అది మన మనస్సులు ఊహించగల అతిగొప్ప సాహచర్య మాత్రమే కాదు గాని అది పొంద అనర్హ సాహచర్యం కూడా: అది పాప లోకం, అవిధేయ లోకం, చీకటి లోకం.[9] దైవ భక్తిహీనమైన లోకం వైపు దేవుడు చూచి దానిని ప్రేమించాడు. దేవుడు మనవంక చూచి మనలను ప్రేమించాడు.

ఒక చిన్నపిల్లల కూడికలో, ఆఫ్రికానుండి తిరిగి వచ్చిన ఒక మిషినెరీ మాట్లాడు తున్నాడు "మేము ఆఫ్రికాలో ప్రకటించే సువార్తను గూర్చి తెలుపుతున్నాను. ఇక్కడ ఉన్న వారిలో మంచి పిల్లలెవరో చేతులెత్తుతారా?" అని అడిగాడు. ఒక్క చేయి కూడా లేవలేదు. అప్పుడు అతడు చిరునవ్వు వేసి యిలా అన్నాడు: "ఆఫ్రికాలోని వారికి ఏ వర్తమానమో అదే వర్తమానం మీకు కూడా: దేవుడు దుష్ట స్వభావముగల బాలురను ప్రేమి స్తున్నాడు."

అది సరియైనట్టు వినిపించకపోవచ్చు, కాని అది సత్యం: "అయితే దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు; ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను" (రోమా 5:8).[10]

## "ఆయనను అనుగ్రహించెను":

## అతి ఘన కార్యము

తాను మహా గొప్ప లక్షణమును కలిగి ఉన్నందున, మహా ఘనమైన సాహచర్యానికి, అత్యున్నతుడు ఏమి చేశాడు? "దేవుడు లోకమును ఎంతో ప్రేమించి ... ఆయనను అనుగ్రహించెను" ఇచ్చుట, క్షమించుట, కృతజ్ఞతలు చెల్లించుట అనే మూడు కార్యాలు– మనలను దేవునికి సన్నితంగా తెస్తాయి – వీటన్నిటికి మూలమైనది ఇచ్చుట అనే మహాగొప్ప కార్యము.[11]

## "తన అద్వితీయ కుమారునిగా పుట్టినవానిని":

## మహా శ్రేష్ఠమైన ఈవి

తాను యిచ్చిన దానియందు దేవుడు తన మహా ప్రేమను కనుపరచాడు: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను ... తన అద్వితీయ కుమారుని ... అనుగ్రహించెను." మహా గొప్ప ఈవి. అనేక బహుమానాలు యివ్వబడతాయి. యోగ్యమైన పనులకు ధనికులైన వారు ఎంతో ద్రవ్యాన్ని యిస్తారు – కొన్ని సార్లు నమ్మలేనంత మొత్తాలు కూడా యిస్తారు – అయితే ఏ బహుమానము కూడా దీనికి సాటి కాదు.

దేవుడు ఏమి యిచ్చాడో ఆలోచించు: (1) దేవుడు తన కుమారుని అనుగ్రహించాడు. ప్రేమించే, లోబడియుండే, బాధ్యతను నిర్వహించే కుమారుని గూర్చి ఆలోచించు. అలాటి కుమారుని అనుగ్రహించడం అంటే అది ఎంతగా హృదయాన్ని చీల్చుతుందో! (2) దేవుడు కేవలం తన కుమారుని యివ్వడం కాదు. అది తన "అద్వితీయ కుమారుని" యివ్వడం.[12] తన నొసటిమీద దైవత్వ ముద్రగల, తన స్వరూపంలో, తన పోలికలో ఉన్న – కుమారుడు ఒకే ఒక కుమారుని అనుగ్రహించడాన్ని గూర్చి ఆలోచించు. (3) కేవలం దేవుడు తన అద్వితీయ కుమారుని యివ్వడం మాత్రమే కాదు – తన అద్వితీయ కుమారుని లోకమునకు బలి చేసాడు. ఆ ఘోరమైన, అవమానకరమైన మరణం అందుకు యోగ్యులు కాని ప్రజల కోసం పొందాడు. తన కుమారుని కన్నీళ్లు తన హృదయాన్ని చీల్చుతున్నా, దేవుడు పాప లోకం కొరకు తన కుమారుని యివ్వడానికి సిద్ధపడ్డాడు!

మన గ్రహింపుకు అందని మహాగొప్ప ఈవి యిక్కడ ఉంది: "చెప్ప శక్యముకాని ఆయన వరమును గూర్చి దేవునికి స్తోత్రము" అని పౌలు అన్నాడు (2 కొరింథీ. 9:15). "నమ్మనశక్యమైన దేవుని వరమునకు ఆయనకు స్తోత్రము" అని KJV అన్నది. లోకంలోని కొన్ని సంగతులను మనం గ్రహింపలేం, కాని వాటిని గూర్చి మనం మాట్లాడగలం – లోకపు జనాభా, ఉదాహరణకు, లేక జాతీయ అప్పు – అయితే దేవుని వరము లేక ఈవి ఎంతో గ్రహింపనలవికానిది, ఖచ్చితమైన పదజాలంలో దాన్ని గూర్చి మనం మాట్లాడ జాలము. "ఎంతో ఆశ్చర్యకరమైన, ఎంతో దైవికమైన ప్రేమ, నా ఆత్మను, నా జీవితమును, నా సమస్తమును కోరుతుంది!"[13]

## “ఎవరైనా” :

## మహా గొప్ప అవకాశము

దేవుని గూర్చియు క్రీస్తును గూర్చియు మాట్లాడిన మీదట, చివరిగా, మన దగ్గరకు వచ్చాం: “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.” “ఎవరైనా” (ప్రతివాడును) అనే పదం లోకంలో మహాగొప్ప అవకాశాన్ని కలిగించింది. దేవుని ప్రేమతో కూడిన ఏర్పాటు అందరికొరకు (లూకా 2:10; మత్తయి 28:19; అపొ. 10:34, 35; 17:30; 2 పేతురు 3:9). “మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి” అని క్రీస్తు ప్రభువు తన శిష్యులకు ఆదేశించాడు (మార్కు 16:15).

“ఎవరైనా” (ప్రతివాడును) అనేది వ్యక్తిగతంగా అర్థవంతమై ఉండాలి. యోహాను 3:16 రాసిన విధానాన్ని నేను అభినందిస్తానని అన్నది ఫిలిప్ బ్రూక్స్ అనుకుంటాం: “ఆయనయందు విశ్వాసముంచు అమెరికావారు నశింపక నిత్యజీవము పొందునట్లు” అని దేవుడు చెప్పి ఉండేవాడే కాని – లాటిన్ అమెరికావారు ఉన్నారు, దక్షిణ అమెరికావారు, ఉత్తర అమెరికావారు యింకా అలా అనేకులున్నారు. “బ్రూక్స్ నిత్యజీవము పొందునటు” అని అనేవాడే – కాని బ్రూక్స్ అనే పేరుగల చాలా మంది ఉన్నారు. ఫిలిప్ బ్రూక్స్ నమ్మినట్లయితే, అతనికి రక్షణ కలుగునని దేవుడు అనేవాడే – కాని ఒకని కంటె ఎక్కువ మంది ఫిలిప్ బ్రూక్స్ ఉండే అవకాశముంది; మరల సందేహం వచ్చి ఉండేదే. “ఎవరైనను” (ప్రతివాడును) అని దేవుడు అన్నందుకు “నేను ఎంత ధన్యుడను,” ఎందుకంటే– “అది నాకు కూడా చెందుతుందని నాకు తెలుసు” – అని ఫిలిప్ బ్రూక్స్ అంటాడు. మనలో ప్రతిఒక్కరు ఈ వచనాన్ని చదివి, రక్షణ పొందగలమని తెలిసికోవచ్చు!

ఏదియెలాగున్నా, “ఎవరైనా” (ప్రతివాడును) అనే ఈ పదం మనకు బాధ్యతను విధిస్తున్నదన్న సంగతిని గ్రహించాలి. ఈ లోకము “ఎవరైనా” యిష్టపడేవారు, ఎవరైనా యిష్టపడని వారితో కూడియుంది. ఈ మహాగొప్ప అవకాశాన్ని మనం సద్వినియోగం చేసికోంటామో లేదో మనలో ప్రతిఒక్కరు తీర్మానించుకోవలసి ఉంటుంది (ప్రకటన 22:17). మనలో ప్రతి ఒక్కరు, అతడు లేక ఆమె నిత్యగమ్యాన్ని తీర్మానించుకో వలసియుంటుంది.

## “విశ్వాసముంచు”:

## మహా గొప్ప పునాది

ఈ మహాగొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసికోవాలంటే, మనం ఏమి చేయాలి? మన లేఖన భాగమేమంటుందంట – “విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవమును పొందునట్లు.” ఆయనయందు విశ్వాసముంచడం అనేది మహాగొప్ప పునాదియైయుంది. మనం క్రైస్తవులుగా మార్పునొందడమంతా, క్రైస్తవులుగా మనం

చేసేదంతా దానిపైననే ఆధారపడియుంటుంది. "విశ్వాసములేకుండ దేవునికి ఇష్టుడైయుండుట అసాధ్యము; దేవుని యొద్దకు వచ్చువాడు ఆయన యున్నాడనియు, తన్ను వెదకువారికి ఫలము దయచేయువాడనియు నమ్మవలెను గదా" (హెబ్రీ. 11:6).

యోహాను 3:16లోని "విశ్వాసముంచు" అనే పదం కేవలం మానసిక అంగీకారాన్ని మాత్రమే సూచించదు. ఈ వచనాన్ని Amplified Bible (1987 ప్రతి) యిలా తర్జుమా చేస్తుంది: "దేవుడు లోకమును ఎంతో ప్రేమించి, ప్రియతముగా వెలకట్టి తన ఏకైక (సాటిలేని) కుమారుని (సయితము) అనుగ్రహించాడు. ఆయనను ఎవరు విశ్వసించుతారో (నమ్మికయుంచి, హత్తుకొని, ఆధారపడియుంటారో) వారు నశింపక నిత్యజీవము (శాశ్వత జీవము) పొందునట్లు ఆయనను అనుగ్రహించెను."

నిజమైన విశ్వాసము దేవుని చిత్తమునకు విధేయతను చేర్చుతుంది (యాకోబు 2:20 చూడు). పౌలు యిలా వ్రాశాడు: "యేసు క్రీస్తునందుండువారికి సున్నతి పొందుట యందేమియులేదు, పొందక పోవుటయందేమియు లేదు గాని ప్రేమవలన కార్యసాధకమగు విశ్వాసమే ప్రయోజనకరమగును" (గలతీ. 5:6). విశ్వాసమను పునాది మీద కట్టబడి, ప్రేమచే మరులు కొల్పబడితే, ఒకడు తన పాపముల విషయమై మారుమనస్సు పొందుతాడు (లూకా 13:3), క్రీస్తునందలి తన విశ్వాసాన్ని జనులముందు ఒప్పుకుంటాడు (మత్తయి 10:32), పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మమందు ఆయనతో కూడా పాతిపెట్టబడతాడు (అపో. 2:38).

## "ఆయన యందు":

## మహా గొప్ప ఆకర్షణ

ఆలాటి విశ్వాసాన్ని పుట్టించునదేది? విధేయతకు మనలను నడిపించునదేది? "… ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక," ప్రభువైన యేసు రక్షణను సాధ్యం చేశాడు. యుగాయుగాలుగా ఆయన మహాగొప్ప ఆకర్షణయైయున్నాడు. "నేను భూమిమీద నుండి పైకెత్తబడిన యెడల అందరిని నా యొద్దకు ఆకర్షించుకొందునని" ఆయన అన్నాడు (యోహాను 12:32). మన విశ్వాసం ఎవడో ఒకనియందు కాదు, ఏదో ఒక సిద్ధాంతమందు కాదు, లేక ఏదో ఒక మత విధానమందు కాదు. మన విశ్వాసము మన పాపములకొరకు చనిపోయిన క్రీస్తునందు!

## "ఘోర విషాదం":

మనకు ఈ విశ్వాసముంటే, కలిగే ఫలితమేమి? "… ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక …" నరునికి సంభవింపబోయే మహాగొప్ప ఆపదనుండి ఆయన యందలి విశ్వాసము మనలను తప్పిస్తుంది.

ఈ జీవితకాలంలో అనేక ఆపదలు సంభవిస్తాయి. ఒక ధాన్యాగారము కాలిపోతే, వ్యవసాయ పరికరాలు సామాగ్రియంతా పాడై పోయినప్పుడు, "నేను శిథిలమైపోయా

నంటాడు"[14] కుటుంబానికి కలిగిన ఆస్తి అంతా వరదలో కొట్టుకునిపోతే, "మేము నాశనమై పోయాము" అని వారు విలపిస్తారు. పెద్ద కుటుంబానికి తండ్రి, యజమానుడు చనిపోతే, "మేము నశించి పోయామని" హృదయాలు పగిలిపోయి ఆ కుటుంబ సభ్యులు ఏడుస్తారు. ఒకడు తన ఆరోగ్యాన్ని కోల్పోతే, తాను "నశించిపోయినట్టు" అతడు వేదనపడతాడు. నా మాట ఆలకించు: ఈ జీవితానికి ఈ ఆపదలు ఎంత చెడ్డవైనా, ఒకడు నిత్యత్వాన్ని కోల్పోయేవరకు, అతడెన్నడూ నశించడు. అప్పుడు అతడు "ఆయన సముఖమునుండియు ఆయన ప్రభావమందలి మహిమనుండియు పారద్రోలబడి నిత్యనాశనమను దండన పొందు"ను (2 థెస్స. 1:9; మత్తయి 25:46; ప్రకటన 20:10 చూడు). "నశించుట" అంటే అర్థం అది!

## "కాగా": మహా గొప్ప వ్యత్యాసం

"నశించు" అనే మాటతో లేఖన భాగం అంతంకానందుకు నేను ఆనందిస్తున్నాను. అది యిలా కొనసాగింది, "... ప్రతివాడును (ఎవడైనా) నశింపక, నిత్యజీవము పొందు నట్లు" (కాగా) అనే చిన్న పదం ఎంతో భేదాన్ని కలిగిస్తుంది. ఈ లేఖన భాగంలో ఒక వైపు "నశించు" అని ఉంది; మరోవైపు "నిత్య జీవము" పొందునట్లు అని కూడా ఉంది. ఈ రెండింటి మధ్య వ్యత్యాసాన్ని (చూపుతూ) "కాగా" అనే చిన్న ప్రతికూలమైన పదం చేరుతుంది!

## "నిత్యజీవము పొందునట్లు": మహా గొప్ప వాగ్దానం

ఈ లేఖన భాగము ఈ వాగ్దానంతో ముగిసిపోతుంది: "ఆయనయందు విశ్వాస ముంచు ప్రతివాడును నిత్యజీవము పొందునట్లు." ఇక్కడ మహా గొప్ప వాగ్దానముంది: దేవునితో నిత్యత్వముండే[15] భాగ్యము. ఆ స్థలంలో – "ఆయన వారి కన్నుల ప్రతి బాష్పబిందువును తుడిచివేయును, మరణము ఇక ఉండదు, దుఃఖమైనను ఏడ్పైనను వేదనయైనను ఇక ఉండదు. మొదటి సంగతులు గతించిపోయేన"ని (ప్రకటన 21:4). నీవు విశ్వసించి విధేయుడవైతే, దేవుడు నీకు వాగ్దానం చేసేది యిది!

## ముగింపు

"దేవుడు" – అత్యున్నతుడు.
"ఎంతో ప్రేమించెను" – అతి గొప్ప లక్షణము.
"లోకమును" – అతి గొప్ప సాహచర్యము.
"ఆయన అనుగ్రహించెను" – అతి ఘన కార్యము.

“తన అద్వితీయ కుమారుని” – మహా శ్రేష్ఠమైన ఈవి.
“ఎవరైనా” (ప్రతివాదును) – మహా గొప్ప అవకాశము.
“విశ్వాసముంచు” – మహా గొప్ప పునాది.
“ఆయనయందు” – మహా గొప్ప ఆకర్షణ.
“నశింపక” – మహా గొప్ప ఆపద.
“కాగా” – ఎంతో వ్యత్యాసము.
“నిత్యజీవము పొందునట్లు” – మహా గొప్ప వాగ్దానం.

నీకు బైబిలు అంతా అర్థం కాకపోవచ్చు. కాని నీకు ఈ వచనం అర్థమయిందా? నీకు అర్థమైతే, ప్రభువు యిచ్చిన అహ్వానానికి నీవు స్పందించవలసి ఉంటుంది. వాటి చేత తాకబడకుండ ఎవరును ఈ వచనంలోని గొప్ప సత్యాలను అర్థం చేసికోలేరు. నీవు నేడు సువార్త శక్తివలనను, దేవుని ప్రేమవలనను చలించినట్టయితే, దాని విషయంలో నీవు ఏదో ఒకటి చేయవా?

---

సూచనలు

[1]యేసు “తొలిరాక” రక్షకుడుగా, తీర్పరిగా కాదు; ఆయన రెండవ రాకడలో ఆయన తీర్పరియైయుంటాడు (అపో. 17:31). [2]దేవుని సంకల్పమంతటిని యిది సూచించదు, దేవుని సంకల్పంలోని ప్రాథమిక విషయాలను యిది “తాకుతుంది.” [3]యోహాను 3:16ను అనేక విధాలుగా సంధించారు. అయితే యిది నా విధానం. ఈ భావనను ఎవరు ప్రారంభించారో నాకు తెలియదు. [4]Daniel Webster, quoted in Frank S. Mead, comp. and ed., *12,000 Religious Quotations* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 189. [5]తన చిత్తానికి అనుకూలమైన దేనిని దేవుడు చేయలేనివాడని నీవు అనుకోలేవు. [6]1 పేతురు 4:8; ఎఫెసీ. 3:17లను కూడా చూడు. [7]కొందరు ప్రసంగంలో దీనిని ప్రత్యేకమైన పాయింటుగా చేస్తారు. [8]దేవుడు ప్రేమయైయున్నాడు ( 1 యోహాను 4:7, 8). [9]పాపలోకాన్ని వర్ణించడానికి ద్వితీయో. 9:2–4ను ఉపయోగించవచ్చు. [10]తీతు 2:11; 1 తిమోతి 2:3, 4లను కూడా చూడు.

[11]అపో. 20:28 చూడు. [12]“అద్వితీయ” అని తర్జుమా చేయబడిన గ్రీకుపదం – “సాటిలేని, ఆ రకమైన ఒక్కటే” అనే భావాన్ని సూచిస్తుంది. [13]Isaac Watts, “When I Survey the Wondrous Cross,” *Songs of Faith and Praise*, comp. and ed. Alton H. Howard (West Monroe, La.: Howard Publishing Co., 1994). [14]ఈ వాక్యం తరువాత వాక్యం తమ ఆస్తిని పోగొట్టుకున్న వ్యవసాయకుడు, కుటుంబం బీమా పాలసీ చేయలేదని పూర్వాలోచన కలిగియుంది. [15]మార్కు 10:30; గలతీ. 6:8; 1 తిమోతి 6:12; తీతు 1:2లను చూడు.